


కథ

# దెయ్యం

•జి.ఆర్.మహర్షి

**మా** బంగళా గురించి తెలియని వాళ్లు ఈ చుట్టుపక్కల లేరు. తుప్పుపట్టిన గేటు, పెచ్చులూడిన గోడలు, గబ్బిలాలు, సాలీళ్లు ఒకటేమిటి! గొప్ప సౌందర్య సౌధం. మనుషులు చస్తే తప్ప ఇక్కడుండలేరు.

సరే నేనెవరో అర్థమైందిగా. నేనొక దెయ్యాన్ని. పేరు శాండో. నా మిత్రులు నన్ను ముద్దుగా 'శాం' అని పిలుస్తారు. ఈ బంగళాలో నేను కాకుండా ఇంకా మూడు దయ్యాలున్నాయి. అంతా ఐకమత్యంగా వుంటూ ఇటువైపు ఎవరన్నా వస్తే వాళ్లకి చెమట్లు పట్టిస్తుంటాం. మాతో పాటు ఒక గుడ్లగూబ. తల ఇష్టమొచ్చినట్టు తిప్పడంతో దానికి మెడనొప్పి పట్టుకుంది. మేమే ఒక మందుల షాపు నుంచి మెడపట్టిని కొట్టుకొచ్చి దానికి తగిలించాం. మా కాంపౌండ్‌లో ఒక నక్క కూడా వుంది. దాన్ని ముద్దుగా ట్వంటీయత్ సెంచరీ ఫాక్స్ అని పిలుచుకుంటూ వుంటాము. అది ఈమధ్యనే ఊళకి బదులు ఈల వేయడం నేర్చుకుంది. టౌన్ పక్కకెళ్ళొద్దురో డింగరీ అని మేమెంత మొత్తుకున్నా వినకుండా అది కొద్దిరోజులు టౌన్‌లో వుండొచ్చింది. ఎలక్షన్ టైం కదా నక్కెవరో నాయకుడెవరో గుర్తుపట్టడం ఎవరి వల్లా కాలేదు. టౌన్‌లో తన అసలు ఊళ మరిచిపోయి ఈల నేర్చుకొచ్చింది.

మిగిలిన దయ్యాల గురించి కూడా ఇంట్రడ్యూస్ చేస్తాను. ఈయన పేరు జాక్. బతికున్నపుడు ఈ బంగళా ఈయనదే. ఈ బంగళాను అమ్ముదామంటే సరైన రేటు రాలేదని దిగులుపడి చచ్చి ఇక్కడే దెయ్యమయ్యాడు. ఇదిగో వీడి పేరు వెంకి. అభిమాన హీరో సినిమాకి మొదటి ఆట టికెట్లు దొరకలేదని అక్కడే కటవుట్‌కి టీషర్ట్‌తో ఉరి పోసుకున్నాడు. టికెట్ల కోసం ఎంత తొడతొక్కిడిగా వుందంటే వీడి శవాన్ని కూడా ఎవరూ పట్టించుకోలేదు. అది కూడా కటవుట్‌లో భాగమే అనుకున్నారు. కటవుట్‌తో పాటు వీడి బాడీకి కూడా క్షీరాభిషేకం చేశారు. సరే అభిమానస్థుడు! ఎలాగోలా పోయాడు ఆ గొడవెందుకిప్పుడు! ఇల్లూవాకిలీ లేకుండా దెయ్యంలా

తిరుగుతుంటే నేనే జాలిపడి ఈ బంగళాకి తీసుకొచ్చాను.

ఇదిగో ఈ డ్రీం బాయ్ పేరు దిలిప్. వీడు బతికున్నంత కాలం కలలు కంటూనే బతికాడు. ఐశ్వర్యారాయ్‌ని పెళ్లి చేసుకోవాలని వీడి కోరిక. తల పగులగొట్టించుకోడానికి ఏ రాయైనా ఒకటే అనే సత్యం వీడికి తెలియకపోవడం వల్ల 'ఐస్ ఐస్' అని కలవరించే వాడు. ఒకరోజు నిజంగా ఐస్‌లాంటి అమ్మాయి కనిపించింది. తొలిచూపు లోనే ప్రేమించి తన ప్రేమ గురించి చెప్పుకున్నాడు. ఆ అమ్మాయి చెప్పుతీసింది. ఆ అవమానాన్ని భరించలేక ఒక చేత్తో మందుబాటిల్, ఇంకో చేత్తో పురుగుల మందు తీసుకొని మా బంగళాకి వచ్చాడు.

తన లవర్‌ని తలుచుకుంటూ ఒక్కో పెగ్గు వేస్తున్నాడు. మందువాసన తగిలేసరికి నాకు ప్రాణం లేచొచ్చి "అబ్బాయ్యా నాక్కొంచెం మందుపోయవా" అన్నాను.

"దాందేముంది గురువు గారూ, కంపెనీ లేక చస్తున్నాను" అంటూ ఒక ప్లాస్టిక్ గ్లాస్‌లో మందు పోసి నంజుకోడానికి చిప్స్ పెట్టాడు. తరువాత తన ప్రేమకథ మొదలుపెట్టాడు. అది వినడానికి నేను ఇంకొంచెం తాగాల్సి వచ్చింది.

పార్టీ ముగిసిన తరువాత "ఇంతకీ తమరెవరు గురువు గారూ?" అని అడిగాడు.

"నేనొక దెయ్యాన్ని నాయనా" అని చెప్పాను. తరువాత ఎలాంటి స్పందనా రాలేదు.

"మరేం భయపడకు" అని చెబుదామనుకున్నాను. అప్పటికే గుండాగి పోయాడు. మాలో వచ్చి కలిశాడు.

ఇప్పటికీ నాతో దెబ్బలాడుతూ వుంటాడు. "నా ప్రేమ దేవత కోసం చచ్చిపోదామనుకున్నాను. కానీ దెయ్యాన్ని చూసి చచ్చిపోవాల్సి వచ్చింది" అని

ఇలా హాయిగా మేం బతికేస్తుండగా ఉన్నట్టుండి ఒక ముప్పు వచ్చిపడింది.

ఒకరోజు ఒక సుమో వచ్చి మా బంగళా ముందు ఆగింది. అందులోంచి మొదట ఆడామగా దిగారు. వాళ్లు తీవ్రంగా గొడవపడ్డం చూసి భార్యాభర్తలని తెలుసుకున్నాం.

"ఈ బంగళాలో దెయ్యాలున్నాయంటున్నారు డాళింగ్" అన్నాడు భర్త.

"మరేం భయం లేదు డాళింగ్. నేను నీతోనే కాపురం చేసినదాన్ని" అందావిడ.

తరువాత ఒక అమ్మాయి దిగింది. పద్దెనిమిదేళ్లుంటాయి ఆ పిల్లకి. బంగారాన్ని కరిగించి, కొంచెం తేనె కలిపి బ్రహ్మ ఒళ్ళు మరిచి తయారు చేసినట్టున్నాడు. ఆ అమ్మాయి చూడగానే మా డ్రీంబాయ్ దిలిప్ గాడు దబ్బునపడి "ఈ పిల్లని నేను ప్రేమిస్తున్నాను గురూ" అంటూ డిక్లేర్ చేశాడు. గాలి వెధవ వాడి మాటలెవడు పట్టించుకుంటాడు.

ఆ అమ్మాయి సుమో దిగినప్పటి నుంచి సెల్ ఫోన్లో ఎవరితోనో మాట్లాడుతూనే వుంది.

"హాయ్ హౌ ఆర్యూ. ఇప్పుడే బంగళా దగ్గర దిగాం. ఈ క్రూకెడ్ బంగ్లాలో సెలవలు గడుపుదామని మమ్మీ అంటోంది. మ్యాడ్ మమ్మీ సెల్లుంది కాబట్టి టైంపాస్‌కి నో ప్రాబ్లెం" అంటూ వుంది.

ఆ తరువాత ఇద్దరు పిల్లలు దిగారు. కవలల్లాగున్నారు. ఆరేడేళ్ళ వయసుంటుంది.

మేం కిటికీల్లో వేలాడుతూ ఇదంతా చూస్తున్నాం.

ఆ పిల్లలు దిగగానే ఒక రాయి తీసుకుని కిటికీ వైపు విసిరారు. వెంకీగాడి ముక్కు పగలగొట్టి ఆ రాయి కిటికీ అద్దాన్ని ఢీకొట్టింది. మనిషయ్యుంటే మా వాడు ఆ దెబ్బకి నెత్తురు కక్కుండే వాడు.

ఇద్దరు పిల్లలు ఒకరి చేతిలో మరొకరు చెయ్యి వేసి 'యస్' అని అరిచారు.

"మై డియర్ డాటర్స్. ఈ బంగళా మన సొంతం. పేకాటలో దీన్ని నేను గెలుచుకున్నాను. దీంట్లో దెయ్యాలున్నాయని అందరికీ భయం. నాకలాంటి నమ్మకం లేదు. ఒకవేళ వున్నా అవి మనల్ని చూసి పారిపోతాయని నా నమ్మకం" అని స్పీచ్ ఇచ్చింది మమ్మీ.

"చివరికి నా బంగళాకు ఏ గతి పట్టిందో చూడు. పేకాటలో గెలిచిందట. అయినా కొంత కాలం వీళ్లుంటే నా బంగళాకి మంచి రేటు పలుకుతుందేమో" ఆశగా అన్నాడు జాక్.

"కోటి రూపాయలు పలికితే మాత్రం ఆ డబ్బు ఏం చేసుకుంటావ్?" అన్నాను.

"డబ్బంటే వాడికి ప్రాణం. మళ్ళీ బతికినా బతుకుతాడు" అన్నాడు వెంకీ.

ఈ లోపల సుమో వెనుకవైపు నుంచి ఒక బక్కపలచటి శాల్తీ దిగి "అమ్మగారూ సామాన్లు దించమంటారా?" అన్నాడు.

"వీడి పేరు కచ్చితంగా వెంకన్న అయి వుంటుంది" అన్నాడు వెంకీ

"నీకెలా తెలుసు?" అని అడిగాను.

" ఎన్ని తెలుగు సినిమాలు చూడలేదు.." అన్నాడు.

"జాగ్రత్తగా దించు అవినాష్" అన్నారు అమ్మగారు.

"కాలం మారిందిరోయ్ పేరునిబట్టి ఇప్పుడు దేన్నీ పోల్చుకోలేం" అన్నాడు జాక్.

"సరే మాటలు కట్టిపెట్టి ఇప్పుడు వీళ్లని ఈ బంగళా నుంచి ఎలా తరిమేయాలో ఆలోచిద్దాం"

"ఇందులో ఆలోచించడానికేముంది. రాత్రయితే స్పెషల్ ఎఫెక్ట్స్ డిటిఎస్ సౌండ్‌తో చూపిద్దాం. బ్యాగ్రవుండ్ మ్యూజిక్‌కి మన గుడ్లగూబ, విజిలెన్స్ నక్కగారూ ఎలాగూ వున్నారు" అన్నాడు వెంకి.

"సరిగ్గా అర్థరాత్రి... పన్నెండు గంటలు.. అవునూ గంటలు కొట్టే గడియారం ఎక్కన్నుంచి తెచ్చేది?" అనుమానమొచ్చింది

"వాళ్ళనే టైమడిగి గంటలు కొట్టినట్టు నోటితో సౌండ్ చేద్దాం" అన్నాడు జాక్.

"అరే బాబూ ఆ అమ్మాయిని నేను ప్రేమిస్తున్నారా.." దిలిప్ గాడి గోల.

ఆ అమ్మాయి సెల్‌లో మాట్లాడుతూనే వుంది.

"యార్ ఈమధ్య అఖిల్‌గాడు వెంటబడ్డాడు. దొరికాడు కదా అని డిస్కోకి తీసుకెళ్ళాను. ఐదారు వేలు వదిలింది వాడికి.. ఆ బిల్లు వర్కవుట్ చేసుకోవాలని డాన్స్ చేస్తూ చేస్తూ నడుం దగ్గర నొక్కబోయాడు... తరువాతేమైందా చెంప చెల్లుమంది. కొట్టింది నేను కాదు... వాడు నొక్కింది నా

> **"ఇదిగో వీడి పేరు వెంకి. అభిమాన హీరో సినిమాకి మొదటి ఆట టికెట్లు దొరకలేదని అక్కడే కటవుట్‌కి టీషర్ట్‌తో ఉరి పోసుకున్నాడు. టికెట్ల కోసం ఎంత తొడతొక్కిడిగా వుండం టే వీడి శవాన్ని కూడా ఎవరూ పట్టించుకోలేదు. అది కూడా కటవుట్‌లో భాగమే అనుకున్నారు. కటవుట్‌తో పాటు వీడి బాడీకి కూడా క్షీరాభిషేకం చేశారు."**

నడుమూ కాదు. ఈసారి అవుర్ ఏక్ బకరాతో కాఫీడేకి వెళదామనుకుంటే అన్‌ఫార్చునేట్లీ మా మమ్మీ ఈ డెవిల్స్ డెన్‌కి తీసుకొచ్చింది. దెయ్యాలకి జుట్టు లంబాగా వుంటుందట కదా. దొరికితే రెండు దయ్యాల జుట్లు ముడివేస్తే క్యా సీన్ హై..." తినడానికేదైనా ఇస్తే తప్ప ఆ అమ్మాయి నోరు మూతపడేలా లేదు.

మొత్తం మీద ఒక్క ముక్క కూడా మాట్లాడకుండా వుంటోంది ఆ డాడీ ఒక్కడే ఆయన మాట జరిగేలా లేదు.

"అమ్మ గారు ఈ బంగ్లాలో నిజంగా దెయ్యాలున్నాయంటారా?" గేట్ తీస్తున్నప్పుడు వచ్చిన కిర్రుమనే సౌండ్‌కి జడుసుకుంటూ అడిగాడు అవినాష్.

"నిన్ను నువ్వొకసారి అద్దంలో చూసుకోరా, దయ్యాన్ని చూసినా భయపడవు" అంది మేడం.

బంగ్లాలోకొచ్చి అప్పటి వరకు మేము అపురూపంగా కాపాడుకుంటూ వచ్చిన దుమ్మూ ధూళి, బూజు అంతటినీ అవినాష్ చెదరగొట్టాడు.

కవలపిల్లలు లోనికొచ్చిన వెంటనే లగేజీ నుంచి క్రికెట్ బ్యాట్, బాలు తీసి కాంపౌండ్‌లో ఆట మొదలుపెట్టారు.

పెద్దమ్మాయి సెల్ వదిలే ప్రశ్నే లేదు. తల్లి మాత్రం తాను పేకాటలో గెలిచిన బంగ్లాని చూసి మురిసిపోతోంది. డాడీ ఇంట్లోకి రాగానే మందుబాటిల్ తీసి ఒక పెగ్గుబిగించి చీర్స్ అన్నాడు.

అవినాష్ కొంచెం భయం భయంగానే ఇల్లు శుభ్రం చేస్తున్నాడు. కాసేపటి తరువాత ఒక లారీ వచ్చి మా బంగ్లా ముందు ఆగింది. అందులో నుంచి నలుగురు కూలీలు ఫర్నిచర్, కొన్ని వంటసామాన్లు దింపారు. పరిస్థితి చూస్తోంటే ఈ ఫ్యామిలీ ఇక్కడే కొంతకాలం వుండేలా వుంది. వీళ్లైనంత తొందరగా అదరగొట్టి పంపించేయాలి.

ఆ తరువాత ఒక పెద్ద జనరేటర్ దింపారు. మా బంగ్లాకి కరెంట్ లేదుగాని వైరింగ్ అంతా వుంది. ఎంతైనా ఒకప్పుడు ఒక వెలుగు వెలిగింది కదా! ఈ మాటలు వింటే జాక్ ఎంత సంతోషిస్తాడో!

జనరేటర్ చూడగానే సెల్‌పిల్ల చాలా సంతోషిస్తూ

''థాంక్యూ మమ్మీ. ఛార్జింగ్ అయిపోతే నా పరిస్థితి హెల్‌గా వుండేది'' అని మళ్ళీ ఫోన్ మాట్లాడ సాగింది.

కవలపిల్లలు కొట్టిన క్రికెట్ షాట్‌కి కూలీల్లో ఒకడి నెత్తిన నిమ్మకాయ మొలిచింది. కూలీలు జడుసుకుంటూ '' ఇక్కడ దయ్యాలు మాత్రమే వున్నాయనుకున్నామండి'' అన్నారు.

'' ఏమయ్యా అడ్రస్ సులభంగానే కనుక్కున్నారే'' అని అడిగింది మేడం.

'' ఈ చుట్టుపక్కల ఈ బంగ్లా చాలా ఫేమసండి. ఎవర్నడిగినా దారి చూపిస్తూ మావైపు జాలిగా చూస్తున్నారు. ఇక్కడ నిజంగా దయ్యాలున్నాయాండి'' అడిగాడు డ్రైవర్.

''ఇప్పటి వరకు కనిపించలేదు. నీక్కనిపిస్తే చెప్పు. నా పర్మిషన్ లేకుండా నాకు అద్దె కట్టకుండా ఏ దయ్యమూ ఇక్కడ వుండడానికి వీల్లేదని నా మాటగా చెప్పు'' అంది మేడం.

కూలీలు కొత్త లైట్లు బిగించి జనరేటర్ ఆన్‌చేశారు. మా బంగ్లా వెలిగిపోతోంది. సంతోషంగా జాక్ వచ్చాడు. వాడి మొహం నిండా ఫీల్‌గుడ్‌నెస్!

''జాక్ కరెంటొచ్చిందని సంబరపడకు, వీళ్ళకు షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వడమెలాగో ఆలోచించు''

''దానికి అర్ధరాత్రి పన్నెండు కావాలిగా'' అన్నాడు.

''నీ బొంద. సినిమా వాళ్ళ మాయలో నువ్వు కూడా పడకు. అర్ధరాత్రి మాత్రమే దయ్యాలు రావాలని ఎవడైనా రూల్ పెట్టాడా?'' అన్నాను.

''అవును శాం నాకిది తట్టనేలేదు. ఇప్పుడే రంగంలోకి దిగుదామా'' అన్నాడు జాక్.

ఈలోగా క్రికెట్ బాల్ దూసుకొచ్చి లారీ అద్దాన్ని పగులగొట్టింది. బాల్ నేరుగా అద్దాలు పగులగొడితే ఫోరా, సిక్సరా అనే విషయంపై అమ్మాయిలు గొడవపడసాగారు.

లారీ డ్రైవర్ మాత్రం దుక్కపడుతూ ''పగిలింది అద్దం కాదమ్మగారూ, నా హృదయం. నా హృదయం కూడా అద్దంలాంటిదే'' అన్నాడు.

అమ్మగారు జడుసుకుని ''తెలుగు టీవీ సీరియల్స్ ఎక్కువగా చూడమాకు అబ్బాయ్'' అని సలహా ఇచ్చారు.

ఈ మాట పూర్తయ్యేసరికి లారీ ఇంకో అద్దం పగిలిపోయింది.

''డామేజి బిల్లుతో సహా మొత్తం ఇచ్చేయండి. ఇంకాసేపుంటే బాక్సులు బద్దలయ్యేలా వుంది పరిస్థితి'' అని డబ్బులు తీసుకున్నాడు డ్రైవర్.

''సెలవులు మేము ఇక్కడే గడుపుతాం. తరువాత నువ్వు లారీతో వచ్చి లగేజ్ వేసుకెళ్ళు'' అని చెప్పారు మేడం.

''ఈసారి అద్దాలు లేని లారీతో వస్తానండీ. అయినా ఇక్కడ దెయ్యాలున్నాయంటున్నారు కదండి. ఏం ఫరవాలేదా?'' అని అడిగాడు డ్రైవర్.

''పాపం. ఆ దెయ్యాల్ని దేవుడే కాపాడాలి'' అందావిడ.

ఔరా! ఇంత కండకావరమా అనుకున్నాను.

మేమంతా రౌండ్‌టేబుల్ సమావేశమయ్యాం.

''మనల్ని చూసి ఇప్పటివరకు అదురుకుని పారిపోయిన వాళ్ళనే చూశాం. కానీ వీళ్ల మనల్నే సవాలు చేస్తున్నారు. వీళ్ల అంతుచూడాలి'' అన్నాను.

జాక్, వెంకీలు అవునన్నారు. కాని దిలీప్ మాత్రం ఆ సెల్‌గర్ల్‌ని భయపెట్టడం తగదన్నాడు.

ఈలోగా అవినాష్ వచ్చి ఉస్సురుమంటూ బంగ్లా బయట కూలబడి ''ఎంత పని చేయిస్తున్నారా బాబూ, వీళ్లని దెయ్యాలు పీక్కుతినా'' అనుకుంటూ సిగరెట్ వెలిగించాడు.

ముందు వీడి సంగతి చూద్దామనుకుని నేను వాడి దగ్గరికెళ్ళి ''అబ్బాయ్, ఒక సిగరెట్టిస్తావూ'' అని అడిగాను. అవినాష్ నావైపు చూసి ''తీసుకో బ్రదర్'' అని ఒక సిగరెట్టిచ్చాడు.

''ఇంతకూ దెయ్యాలు ఎలా వుంటాయి బ్రదరూ'' అని అడిగాను.

''ఏమో నేనెప్పుడు అద్దంలో చూసుకోలేదు'' అన్నాను.

వాడికి వెలగలేదు.

''అగ్గిని చూస్తే దెయ్యాలకు భయమంట కదా?'' అన్నాడు.

''ఏమో నేనెప్పుడు భయపడలేదు''

''ఓహో'' అంటూ తలవూపి నావైపు ఎగాదిగా చూసి కెవ్వున కేకపెట్టాడు. ఆ అరుపుకి భయపడి నేను కూడా అరిచాను. వాడు పడుతూ లేస్తూ ఎటు పారిపోతున్నాడో కూడా తెలియకుండా పారిపోయాడు.

ఫస్ట్ వికెట్ పడేసరికి మేమంతా 'హిప్ హిప్ హుర్రే' అని అరిచాం.

''ఇక మనమంతా టీం వర్క్ చేయాలి. నేను పెద్దాయన్ని భయపెడతా. జాక్ నువ్వు ఆ మేడం సంగతి చూడు. ఆమెతో పేకాటకు కూచుని మనల్నందరిని ఒడ్డకు. వెంకీ నువ్వా క్రికెట్ అమ్మాయిల సంగతి చూడు. వాళ్ళ చేతిలో ఏదైనా వస్తువు లేకుండా చూసుకో. ఇక దిలీప్ ఆ సెల్‌పిల్ల సంగతి చూడు. చూడమంటే నిలువు గుడ్లేసుకుని చూడ్డం కాదు. ఎవరి పని వాళ్లు సక్రమంగా చేస్తేనే మన బంగ్లా మనకి దక్కేది చీకటి పడిన తరువాత ఆపరేషన్ ప్రారంభమవుతుంది అప్పటి వరకు రెస్ట్'' అన్నాను.

అందరూ ఉత్సాహంగా వున్నారు. దిలీప్ మాత్రం ''ఆ పిల్లంటే నాకు లవ్వురా'' అన్నాడు.

''దెయ్యాలకు మనుషుల్ని ప్రేమించే హక్కు లేదు'' అంటూ దెయ్యాల రాజ్యాంగాన్ని వివరించాను. కాని వాడు ''సెల్లుయో సెల్లకా'' అంటూ ప్రేమగీతాలు పాడ్డం మానలేదు.

చీకటి పడింది. జనరేటర్ 'గుడగుడ'మంటూ ఆన్ అయ్యింది. లైట్లు వెలిగాయి. అంత వెలుతుర్ని భరించలేక గుడ్లు తేలేశాం.

ముందు గుడ్లగూబని సంప్రదించాం. స్పెషల్ ఎఫెక్ట్స్‌లో అది అరవడం మొదలుపెట్టింది. నక్క కూడా సీన్‌లోకి వచ్చింది. రెడీ వన్ టూ త్రీ అనేసరికి అది ఈల వేసింది. ఆ కవల పిల్లలిద్దరూ కిటికీ లోంచి తల బయటికి పెట్టి విజిల్ వేశారు.

''నువ్వు ముందా ఈలమాని ఊళ వేయ్'' అని నక్కను మందలించాను.

నక్క ఎలాగో ఊళని గుర్తు తెచ్చుకుంటూ మోర పైకెత్తి 'హూవూవూ' అని అరిచింది.

నేను వెళ్ళి జనరేటర్ ఆఫ్‌చేశాను.

''లైట్లకు అలవాటుపడ్డ తరువాత చీకటంటే భయంగా వుందిరా'' అన్నాడు జాక్

''నోర్ముయ్యరా, చీకటిని చూసి దెయ్యాలు భయపడినట్టు ఇంతవరకు హిస్టరీలోనే లేదు'' అన్నాను.

జనరేటర్ శబ్దం కూడా ఆగిపోయింది. చిమ్మచీకటి. గుడ్లగూబ, నక్క రెండూ డిటిఎస్ ఎఫెక్ట్ పెంచాయి.

కవలపిల్లల గదిలో వున్నట్టుండి కొవ్వొత్తి వెలిగింది. ఇద్దరూ కిటికీ దగ్గర నిలబడి ''ఉష్! శబ్దం

## కన్పించుట లేదు

ఏమాత్రం వొళ్ళు దాచుకోకుండా, ఎక్స్‌పోజింగ్‌లో తనకు తానే సాటిగా వాసికెక్కినా వ్యక్తిగత కారణాల వల్ల కొంతకాలం తెరమరుగు అయింది. పత్రికల ముఖాలు వెలవెలా పోయినాయి. బ్లో-అప్‌లు డౌన్ అయినాయి. చాలారోజుల తర్వాత ఆ తెరవేలుపు సెట్‌లో కనిపించింది. పాత్రికేయుడికి ప్రాణం లేచివచ్చింది. మాటలు తడబడ్డాయి. ''మీ.. మీరీ మధ్య... మీరంతగా కనిపించడం లేదు'' అన్నాడు పాత్రికేయుడు.

''ఔనండీ. మునుపటిలా వాంప్ వేషాలు వేయడం లేదు. ఇప్పుడు చేస్తున్నవన్నీ పతివ్రతల క్యారెక్టర్లు, అమ్మవారి వేషాలు, మోచేతుల దాకా రవిక, ఫుల్‌గా పమిట, పాతకాలపు నగలు.. యిహ వీటన్నిటితో ఏమి కనిపిస్తాం చెప్పండి'' అంది సంసారపక్షంగా.



చేయకుండా వుండు. ఇప్పుడొక ఆంటీ తెల్లచీర కట్టుకొని గజ్జల శబ్దం చేస్తూ నిను వీడని నీడను నేనే అంటూ పాడుకుంటూ వెళుతుంది చూడూ'' అంటోంది ఓ అమ్మాయి.

'వీళ్ళ కోసం పాటెక్కడ నేర్చుకుని చచ్చేది. ఇక లాభం లేదు. 'యాక్షన్' అని అరిచాను. ఎవరి పని మీద వాళ్ళు బయలుదేరారు.

పెద్దాయన్ని వెతుక్కుంటూ వెళ్ళాను. ఆయన మందు బాటిల్ పెట్టుకుని ఒక కొవ్వొత్తి వెలుగులో పెగ్గులు బిగిస్తున్నాడు.

నేను నేరుగా వెళ్ళి ఆయన పక్కన కూచొని పాత ట్రిక్కే ఉపయోగించాను.

''కొంచెం మందు పోస్తారా?'' అని మర్యాదగా అడిగాను.

''ష్యూర్'' అంటూ ఒక గ్లాస్‌లో మందుపోసి 'సోడానా, వాటరా' అని అడిగాడు.

'రా' అన్నాను.

''రాటు దేలిపోయారన్న మాట''

ఇద్దరం చీర్స్ చెప్పుకున్నాం.

''నేనెవర్నో మీకు తెలుసా?'' అన్నాను.

''తెలియక్కరలేదు''

''నేనొక దెయ్యాన్ని'' అన్నాను వీలైనంత వికృతంగా మొహం పెడుతూ.

''గ్లాడ్ టు మీట్ యూ'' అని షేక్ హాండిచ్చాడు.

''నీకు భయమేయడం లేదా'' అని అడిగాను.

''సిటీలో చాలా దయ్యాల్ని చూసాన్లేను''

''నిన్నిప్పుడే పీక్క తినేయగలను తెలుసా?' అన్నాను.

''సరిగా తాగడం నేర్చుకో. తరువాత తిందువు గాని' అని ఇంకో పెగ్గు పోశాడు.

చేసేదేమీ లేక మందు తాగాను.

''కిచెన్‌లో మా ఆవిడుంటుంది. వెళ్ళి ఒక ఆమ్లెట్ తీసుకురా, జాగ్రత్త మరీ దగ్గరగా వెళ్ళకు. ఎర్రగా కాల్చిన అట్లకాడ ఎప్పుడూ రెడీగా వుంచుకుంటుంది. దయ్యమని కూడా చూడకుండా వాతలు పెడుతుంది'' అని భయపెట్టాడు.

''మీకెప్పుడైనా వాతలు పెట్టిందా?'' అని అడిగాను.

''ఆ అవకాశమివ్వకుండా నేనే రెగ్యులర్‌గా వంట చేస్తూ వుంటాను'' అన్నాడు.

సరే ఈపాటికి మా జాక్ గాడు ఆ మేడం పని పట్టుంటాడనుకుంటూ కిచెన్‌లోకి వెళ్ళాను. అక్కడి దృశ్యం చూసేసరికి నాకు చెమటలు పట్టాయి. దెయ్యాల్లోనే ధైర్యశాలి జాక్ బుద్ధిగా వంట చేస్తున్నాడు. మేడం చేతిలో అట్లకాడ వుంది.

ఎందుకైనా మంచిదని కొంచెం దూరంగా నిలబడి 'జాక్' అన్నాను. వాడు నావైపు కొంచెం భయంగా చూసి, మేడం వైపు వినయంగా తిరిగి

''మేడం వీడు నా ఫ్రెండ్ శాం'' అని పరిచయం చేశాడు.

''నువ్వు కూడా దయ్యమేనా?'' అని గర్జించారు మేడం.

''అవునండి'' అని గాలి నమిలాను.

''సరే ఆ అవినాష్ గాడు ఎక్కడ చచ్చాడో కనబడ్డం లేదు. రేపట్నుంచి ఈ పనులన్నీ నువ్వే చెయ్యి''

కొంచెం గంభీరంగా వుండకపోతే లాభం లేదనుకుని ''మహామహులే నన్ను చూసి భయపడతారు తెలుసా?'' అని వికటంగా నవ్వబోయాను.

మేడం కొంచెం జంకినట్టు కనిపించింది. నేను జాక్ వంక గర్వంగా చూశాను. ఈలోగా మెరుపు వేగంతో అట్లకాడతో ఒకటిచ్చింది. కుయ్యిమంటూ మూలిగాను.

'నోర్మూసుకుని చెప్పింది చెయ్యి' అని ఆర్డరేసింది.

కొవ్వొత్తి వెలుగులో అంట్లు తోమే పని పూర్తిచేశాను. ఇంత విషాద దృశ్యాన్ని నేనెప్పుడూ వూహించలేదు. రెండు దయ్యాలు చాకిరీ చేస్తుంటే ఒక మనిషి సూపర్‌వైజ్ చేయడం ఈ దెబ్బ నా ఆత్మకు తగిలింది.

పని ముగించుకుని నేనూ జాక్ బయటపడ్డాం.

''అసలేమైందిరా?'' అని అడిగాను.

''చావుతప్పి అనడానికి వీల్లేదు కాబట్టి కన్ను లొట్టబోయిందని చెప్పాలి. మేడంని భయపెట్టాలని నా శక్తికొద్దీ ప్రయత్నించాను. మొదట కిటికీ రెక్కల్ని అటు ఇటూ వూపాను. గట్టిగా గాలివూది కొవ్వొత్తి ఆర్పాను. హిహిహి అని పిచ్చినవ్వు నవ్వాను.

''హారర్ సినిమాల్లో ఇలాంటివి చాలా చూశాను. మిస్టర్ ఘోస్ట్ డోంట్ వేస్ట్ యువర్ టైం'' అంది.

నేను పెద్ద నీడలాగ ఆమెకి ఎదురుగా నిలబడి డ్రాక్యులాలాగా కోరలు బయటికి పెట్టాను. ఆమె మెరుపువేగంతో ఒక పటకారుతో నా కోరలు పీకేసి ''మహామహుల కోరలు పీకినదాన్ని నువ్వొకలెక్కా?'' అని పిచ్చకొట్టుడు కొట్టింది.

''తరువాత''

''ఇంకేముంది. నోరుతెరిస్తే పళ్ళ రాలగొడుతుందని భయపడి యాప్రాన్ తగిలించుకున్నాను.''

''చాలా షేమ్‌ఫుల్‌గా వుందిరా. పద దిలీప్ గాడి సంగతి చూద్దాం'' అన్నాను.

సెల్లు అమ్మాయి గదిలోకి వెళ్ళేసరికి మందంగా కొవ్వొత్తి వెలుగుతూ వుంది. ఆ అమ్మాయి మాట్లాడుతూనే వుంది. ఆ అమ్మాయిని పిచ్చిమొహమేసుకుని మనవాడు చూస్తున్నాడు.

''దిలిప్ నీకేం చెప్పాం? ఏం చేస్తున్నావ్. ఆ అమ్మాయి వంక మిడిగుడ్లేసుకుని చూడ్డానికా నిన్ను పంపింది'' అని వాడిని గిల్లాము.

వాడు 'ష్' అంటూ ''గురూ, ఆ అమ్మాయి చేతిలో ఏముందో చూడు'' అన్నాడు.

''చూట్టానికేముంటుంది. సెల్‌ఫోనే కదా'' అన్నాను.

''సరిగా చూడు'' అన్నాడు.

జాగ్రత్తగా చూసేసరికి ఆ అమ్మాయి ఇంకో చేతిలో మా గుడ్లగూబ బందీ అయి వుంది. ఏడుపు మొహంతో అది మావైపు చూసింది.

''ఏమైంది గూబాయ్'' అని అడిగాను.

''దుష్టులతో సావాసం చేస్తే ఇంతే. ఈ పిల్లని భయపెట్టి దిలిప్ గాడికి సాయం చేద్దామనుకుని కిటికీ దగ్గర నిలబడి అరుస్తుంటే వొడిసి పట్టుకుంది. ఈ పిల్ల నా గుడ్లు పీకేసేలా వుంది. రక్షించండ్రా'' అంది మా గూబాయ్.

''అరేవుల్లూ, పిజాకార్నర్‌లో బర్గర్ తినడం కాదమ్మా లవ్వంటే. చూట్టానికి గుడ్లగూబలా వుంటావు. నీకెందుకమ్మా లవ్వు... ఎంటీ గుడ్లగూబ ఎట్లా వుంటుందా? ఇప్పుడే ఒక దాన్ని పట్టుకున్నాను. సిటీకి తీసుకొచ్చి చూపిస్తాలే'' అంటోంది సెల్‌పిల్ల.

''అసలే నాకు కాలర్‌బోన్ ప్రాబ్లం. ఈ పిల్ల ఈకకు ఈక, పీకకు పీక పీకేసేలా వుంది. ఈ పిశాచం నుంచి నన్ను రక్షించండ్రా.'' గూబాయ్ గోడు.

''దిలిప్ ఏమైందిరా అన్నాను''

''ఏముంది శ్యాం, డెవిల్స్ డిఫీట్. నేను ఈ అమ్మాయి గదిలోకి వచ్చేసరికి కొవ్వొత్తి వెలిగించుకోడం కూడా మరిచిపోయి ఫోన్‌లో మాట్లాడేస్తా

## రోజులు మారాయి



''ఏరువాక సాగాలోరన్నో ఓరన్నా...' అనే పాట యిప్పటికీ మన చెవులలో మార్మోగుతూ వుంటుంది. సారథీ వారు నిర్మించిన యీ చిత్రానికి దర్శకులు తాపీ చాణక్య. ఈ చిత్రం సరిగ్గా యాభై ఏళ్ళనాడు విడుదలైంది. అక్కినేని నాగేశ్వరరావు, జానకి హీరో హీరోయిన్లుగా నటించారు. వంద రోజులు ఆడిన తొలి తెలుగు చిత్రం యిదే. సికిందరాబాద్ రాజేశ్వరి థియేటర్‌లో జరిపిన శత దినోత్సవ వేడుకలలో నాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోజులు మారాయి సినిమా బెజవాడ కనకదుర్గమ్మ స్వయం గా హాలుకి వచ్చి చూసి వెళ్ళిందని ఆ రోజులలో చెప్పుకునే వారు. రకరకాల కథలు, రోజుకొకటి వినిపించేది.

వుంది. నేనే కొవ్వొత్తి వెలిగించి, ఆ లైటింగ్‌లో వాంపైర్‌లా నిలబడి వికృతంగా అరిచాను.

ఆ అమ్మాయి ఒక్క క్షణం ఆగి ''వన్ మినిట్ బ్రేక్.. వింటూనే వుండు'' అని ఫోన్‌లో చెప్పి నావైపు తిరిగి ''అంత ఎఫెక్టివ్‌గా లేదు. నీకంటే టివి సీరియల్ దయ్యాలు బాగా యాక్ట్ చేస్తాయి'' అంది.

''నీకు దయ్యాలంటే భయం లేదా...''అని అరిచాను.

''నేను ఇంట్లో బయలుదేరి మళ్ళీ ఇల్లు చేరేసరికి కనీసం నూటపదారు దయ్యాల్ని చూస్తాను. టీజ్ చేసే దయ్యాలు. బస్సులో కాలుతొక్కే దయ్యాలు, లవ్ లెటరిచ్చే దయ్యాలు. మా సిటీకి రా. నీ బాబు లాంటి దయ్యాల్ని చూపిస్తా'' అని ''బ్రేక్ కాన్సిల్. వింటూనే వుండు'' అని ఫోన్‌లో మొదలుపెట్టింది.

నేను మళ్ళీ ఏదో చెప్పబోతే గూబగుయ్యమనిపించి ''ఫోన్‌లో మాట్లాడుతుంటే డిస్టబ్ చేయరాదని తెలియదా?'' అంది.

నేను పాజిటివ్ థింకింగ్‌తో వ్యవహరించి ''అది కాదు డాళింగ్ ఐ లవ్ యూ'' అన్నాను.

''నాకు నేరుగా మాట్లాడే టైం లేదు. ఏదైనా వుంటే ఫోన్‌లో మాట్లాడు'' అంది.

ఈలోగా గూబాయ్ వచ్చి పరిస్థితి గమనించకుండా స్పెషల్ ఎఫెక్ట్స్ ఇవ్వబోయింది. వ్యవహారం కట్‌థ్రోట్‌గా తయారైంది.

గూబని విడిపించుకోవడానికి ఆ అమ్మాయికి కితకితలు పెట్టాను. ఫోన్‌ని జాగ్రత్తగా పట్టుకుంటూ రెండో చేతిలో వున్న గూబని వదిలేసింది. గూబని భద్రంగా పట్టుకున్నాను.

వెంకీ గాడి పరిస్థితిని సులభంగానే వూహించుకోగలిగాం. మేం వెళ్ళి చూసేసరికి ఆ ఇద్దరు పిల్లలు వాడిపైకెక్కి 'చల్ చల్ గుర్రం' ఆడుతూ జుట్టు పీకుతున్నారు.

మమ్మల్ని చూడగానే ''బంగారంలాంటి దయ్యాన్ని ఈ పిల్ల పిశాచాల చేతిలో ఇరికించారు కదరాబాబూ'' అన్నాడు ఏడుపు మొహంతో.

గుర్రం కొంచెం స్లో అయ్యేసరికి ఈడ్చి డొక్కలో తన్నారు.

''కొట్టికొట్టి చంపేలాగున్నారు. ఒకసారి చావడానికే చచ్చేంత చావయ్యింది. మళ్ళీ రెండోసారి ఎక్కడ చచ్చేది. కాపాడండ్రా బాబూ'' అని వాడు ప్రాధేయపడ్డాడు.

''సరే ఒకటి కావాలంటే ఇంకొకటి వదులుకోవాలి'' అన్నాను.

''అర్థమయ్యేలా చెప్పు''అంది గూబ

''నిమిషమాగితే అర్థమవుతుంది'' అంటూ ''హాయ్ కిడ్స్'' అని పిల్లల్ని పలకరించాను. పిల్లలు మావైపు చూసి ''మీరు కూడా దయ్యాలేనా అంకుల్'' అన్నారు. అవునన్నాను.

''అయితే మొత్తం మనకి నాలుగు గుర్రాలు''అన్నారు.

''గుర్రంకంటే గుడ్లగూబ చాలా బావుంటుంది'' అని చేతిలోని గూబని వాళ్ళకిచ్చాను. గూబ నావైపు గుడ్లురుముతూ చూసింది. మొత్తానికి వెంకీని విడిపించుకున్నాం.

''నువ్వేం దయ్యానివిరా, కనీసం పిల్లల్ని భయపెట్టలేకపోయావా?'' అని కోప్పడ్డాం.

''వాళ్ళా పిల్లలు? బతికుండగానే చర్మం వలిచే రకాలు అంటూ వాడి బాధ చెప్పుకొచ్చాడు.

''నేను గదిలోకి రాగానే చూడండి పిల్లలూ, నేనొక దయ్యాన్ని. అంత మంచి దయ్యాన్నిమటుకు కాదు. మీకు ధైర్యంగా పారిపోయే ఛాన్సిస్తున్నాను. అన్నాను. నా మాట ముగియకముందే క్రికెట్ బ్యాట్‌తో నా రెండు పళ్ళు రాళ్ళగొట్టారు. 'దెయ్యం పళ్ల రాలగొడితే దాని శక్తులన్నీ పోతాయని మాకు తెలుసు'' అంటూ మళ్ళీ బ్యాట్ ఎత్తబోతుండగా ఎందుకైనా మంచిదని నేను శరణుజొచ్చాను.

''గుర్తుంచుకో మా దృష్టిలో దెయ్యమంటే మా లెక్కల మాస్టారొకడే'' అన్నారు.

'' ఆయన నాకంటే భయంకరంగా వుంటాడా?'' అని అడిగాను.

''భయంకరంగా వుంటమే కాదు. ఆయన హోం వర్క్ కూడా ఇస్తాడు'' అంటూ ఈసారి క్రికెట్ బ్యాట్‌తో మోకాళ్ళపై కొట్టారు. నేను కూలబడిపోయేసరికి మీదెక్కి గుర్రమాట ఆడుతున్నారు. అని ముగించాడు వెంకి.

ఆ పిల్లలు గుడ్లగూబకి పళ్ళుంటాయా లేదా అని లెక్క పెడుతున్నారు.

మెల్లిగా అక్కడ్నుంచి బంగ్లా బయటికొచ్చాం. కుక్క అరుస్తున్న శబ్దం. వినిపించి ఆశ్చర్యపోయి అటుచూస్తే అక్కడ మా ఫాక్స్. దాన్ని గొలుసుతో కట్టేశారు.

'' ఏరా ఫాక్స్, ఊళబోయి ఈలవచ్చె డుండుం, ఈలపోయి మొరుగుడు వచ్చె డుండుం'' అన్నాడు వెంకి.

'' ఏం చేస్తాంరా, ఎవ్రీ ఫాక్స్ హాజ్ ఇట్స్ ఓన్ డే. నాకూ ఓ రోజొస్తుంది.'' అని భౌభౌమంది.

'' ఏంటి విషయం'' అన్నాను.

'' ఏముందిరా, ఖర్మగాలి ఆ పిల్లల కంటపడ్డాను. మెడకు గొలుసు బిగించి ఇక్కడ కట్టేశారు. వాళ్ళు కుక్కను తెచ్చుకోవడం మరిచారట. ఆ గ్యాప్ నాతో ఫిల్ చేద్దామని కుక్కలా మొరిగే వరకు కుక్కను కొట్టినట్టు కొట్టార్రా'' బావురుమంది ఫాక్స్.

మేము దానిని ఓదార్చాం.

''కొంత కాలం టవున్లో వుంటం వల్ల మనుషుల్లాగే నానా కారుకూతలు నేర్చుకోబట్టి సరిపోయింది. లేదంటే నా గతేంకాను'' అంది ఫాక్స్.

''ఏందిరా. ఇంత అన్యాయం. మనింటికొచ్చి మనల్నే తంతున్నారు. బుష్ కూడా ఇంత అన్యాయంగా వుండడు' అన్నాడు జాక్.

ఏం చేయాలా అని మేము ఆలోచిస్తుండగా మేడం బయటికి వచ్చి

'' అబ్బాయిలూ, మీరు దయ్యాలైనా సరే నాకు నచ్చారు. హైదరాబాద్ వచ్చి మా అపార్ట్‌మెంట్ లోనే వుండండి. మిమ్మల్ని నా స్వంత నౌకర్లుగా చూసుకుంటాను'' అని ప్రపోజల్ పెట్టింది.

''మేము దయ్యాలం కదా, మీ అపార్ట్‌మెంట్‌లో అందరూ జడుసుకోరూ?'' అని ప్రశ్నించాం.

'' ఏం ఫరవాలేదు. ఎవరికీ అంత టైముండదు. పక్కింట్లో ఎవడు చచ్చినా వాళ్ళు పట్టించుకోరు. ఒకే ఇంట్లో వున్నోళ్ళే ఒకరి ముఖాలను ఇంకొకరు చూసుకోవడం కష్టంగా వుంటే, ఇక పక్కింట్లో దయ్యాలున్నాయో భూతాలున్నాయో ఎవడిక్కావాలి'' అంది మేడం.

మేము కాసేపు మాలో మేము తర్కించుకుని మేడం వెంట సిటీకి వెళ్ళడానికి ఒప్పుకున్నాం.

ఈసీన్ ఇక్కడితో కట్ చేస్తే.

మేడం వాళ్ళ అపార్ట్‌మెంట్ బావుంది. నాలుగు రోజులుగా ఇక్కడే వుంటున్నా దయ్యాలమనే విషయాన్ని ఎవరూ పసిగట్టలేకపోయారు. మాకు తెలియకుండా ఓ పదిరవై దెయ్యాలు ఇదే అపార్ట్‌మెంట్‌లో వుంటున్నా ఆశ్చర్యం లేదు.

రాత్రయితే పెద్దాయన రెండు పెగ్గులు మందు

## గుళికే బంగారమాయెరా!

భారతీయులకు బంగారంపై ఎంత ఇష్టమంటే గత ఏడాది 5 టన్నుల బంగారాన్ని మనం తిని అరిగించేసుకున్నాం. ఆయుర్వేద గుళికలు, చూర్ణాల రూపంలో బంగారం జనం పొట్టల్లోకి చేరిపోయింది. శతాబ్దాల తరబడి బంగారాన్ని ఆయుర్వేద వైద్యంలో వాడుతున్నారు.

బంగారాన్ని అగ్నిదేవుడి వీర్యంతో పోలుస్తారు. ఈ కారణం వల్లే లైంగిక పటుత్వానికి సంబంధించిన మందుల్లో బంగారాన్ని మిక్స్ చేస్తారు. ఆయుర్వేద మందుల్లో బంగారాన్ని కలిపి తయారుచేసే కంపెనీలు ఎక్కువగా కేరళ, తమిళనాడుల్లో ఉన్నాయి. కొట్టక్కల్ లోని ఆర్య వైద్యశాల



ఒక్కటే సంవత్సరానికి 20 కిలోగ్రాముల బంగారాన్ని తమ ఉత్పత్తుల్లో వాడుతోంది.




## బాలీవుడ్‌కు కొత్త అందాలు

ఈ అమ్మాయి పేరు సోహా. క్రికెటర్ పటౌడీ, ప్రసిద్ధ నటి షర్మిలా ఠాగూర్ కూతురు. సైఫ్ అలీఖాన్‌కి సోదరి. బుద్ధిగా బ్యాంకులో ఉద్యోగం చేసుకుంటున్న సోహాకి సినిమాల వైపు గాలిమళ్ళింది. అవకాశాలు కూడా బాగానే వస్తున్నాయి. తల్లి పేరు నిలబెడతానని అంటోంది.

పోస్తున్నాడు. నా పని కిక్కీగా వుంది. జాక్ వంటలో అయ్యగారికి మేడంకి సాయం చేస్తూ వుంటాడు. బుద్ధిగా పనిచేస్తే బంగ్లాని వాడి పేరుతో రాసిస్తానని మేడం ఆశపెట్టింది. అప్పటి నుంచి వాడు పొయ్యి దగ్గర అగ్గిరాముడిలా పని చేస్తున్నాడు.

ఇక దిలీప్ సంగతి తెలిసిందే. ఇంకా ఆ అమ్మాయి వెంట పడుతూనే వున్నాడు. ఆ అమ్మాయి నేరుగా ఏదీ వినదు కాబట్టి ఒకటి రెండు సార్లు ఫోన్‌లో తన ప్రేమను చెప్పుకున్నాడు. ఆ అమ్మాయి నవ్వేసి 'బకరా' అంటూ తన బూట్లని వాడితో పాలిష్ చేయించింది.

అందరికంటే కనాకష్టం వెంకీగాడే. వాడిని నానా రకాల జంతువులుగా ఆ పిల్లలు ఉపయోగిస్తుంటారు. కాదుకూడదంటే ఉతికిపడేస్తారు. ఈమధ్య హోం వర్క్ కూడా చేయిస్తున్నారు. ఆరకంగా వాడు ఘోస్ట్ రైటరయ్యాడు. అప్పుడప్పుడు వాడి అభిమాన హీరో సినిమాల సిడీలు చూపిస్తారు. అదొకటే వాడికి వూరట.

ఇక గుడ్లగూబని షోకేస్‌లో పెట్టి వచ్చిపోయే మిత్రులకు చూపిస్తూ వుంటారు. తలని బొంగరం లాగా తిప్పిన ప్రతిసారి దానికో బిస్కెట్ బోనస్‌గా ఇస్తారు. మా ఫాక్స్ కుక్కగా స్థిరపడిపోయింది.

అపార్ట్‌మెంటుల్లో కుక్కల్ని వుంచరు కాబట్టి సెల్లార్‌లో వాచ్‌మెన్ దగ్గరే పడి వుంటుంది. వాడు మందు కొట్టినపుడు తనను తాను నాగేశ్వరరావుగా వూహించుకుని ఫాక్స్‌ని తెగ ప్రేమిస్తాడు. దొంగలొచ్చినప్పుడు తప్ప నిరంతరం అది మొరుగుతూనే వుంటుంది.

ఇలా వుండగా ఒకరోజు అర్ధరాత్రి కాలింగ్ బెల్ చప్పుడైంది. దయ్యాన్ని నాకెంటి భయమనుకుంటూ వెళ్ళి తలుపు తీశాను.

ఎదురుగా అవినాష్. బట్టలన్నీ మాసిపోయాయి. తిండితిప్పలు లేకుండా చాలా దూరం నడిచొచ్చినట్టు వున్నాడు.

'' అమ్మగారూ, ఆ బంగ్లాలో దెయ్యాలున్నాయి...'' అంటూ ఏదో చెప్పబోతూ నావైపు చూసి కెవ్వున కేక వేసి ఫోర్త్ ఫ్లోర్ నుంచి దూకేశాడు.

దబ్బున శబ్దమైతే అపార్ట్‌మెంట్‌లోని 60 ఫ్లాట్‌ల వారు లైటేసి కిటికీలోంచి చూసి మళ్ళీ లైట్ ఆఫ్ చేశారు.

నేనే తీసుకెళ్ళి ఆస్పత్రిలో చేర్చాను. అవినాష్ 'దెయ్య' అని అరుస్తూ వుంటే అక్కడున్న నర్సుకి కోపమొచ్చి ఒకటి రెండు ఇంజక్షన్లు పిర్రమీద గుచ్చింది.

ఇప్పుడు ఆస్పత్రికి క్యారియర్ తీసుకెళ్ళే అదనపు బాధ్యత వెంకీగాడి మీద పడింది. నగరాల్లో మనుషులకైనా, దయ్యాలకైనా జీవితం ఒకలా ఉండదు. ఎవరి కష్టాలు వారివి.

అప్పుడప్పుడు మా బంగ్లా గుర్తుకొస్తుంటుంది. మళ్ళీ సెలవల వరకు అక్కడికి వెళ్ళడానికి వుండదు.

# గాంధీజీ క్రికెటరా?



ఇండియాలో పుట్టి పెరిగాక కాస్త 'క్రికెట్ కనెక్షన్' లేకుండా ఉండడం సాధ్యమేనా ఆఖరికి మహాత్ముడంతటి వాడు కూడా ఇందుకు మినహాయింపు కాలేకపోయాడు. ఆ అహింసామూర్తి ''స్కూలు రోజుల్లో ఓ డాషింగ్ క్రికెటర్'' అని ఆల్‌ఫ్రెడ్ హైస్కూల్లో అతని క్లాస్‌మేట్ అయిన రతిలాల్ మెహతా చెబుతున్నాడు. అయితే గాంధీజీ క్రికెట్ ప్రావీణ్యం గురించిన ఇతర వివరాలు మాత్రం తెలియవు. బారిస్టరు చదువు కోసం ఇంగ్లండ్ వెళ్ళినపుడు రిఫరెన్స్ నిమిత్తం గాంధీజీ మూడు ఉత్తరాలు తీసుకెళ్ళారు. వాటిలో ఒకటి ఇంగ్లండ్ తరపున క్రికెట్ ఆడుతున్న నవానగర్ (గుజరాత్) యువ రాజు రంజిత్‌సింగ్‌జీ (రంజీ)కి ఉద్దేశించినది. అయితే రంజీని గాంధీజీ కలిసిన దాఖలాలు లేవు.

1930 దశకంలో క్రికెట్ నిర్వాహకులకు గాంధీజీ చేసిన విజ్ఞప్తిని మాత్రం చరిత్ర రికార్డు చేసింది. అప్పట్లో ప్రాంతాలనుబట్టి కాకుండా మతాల వారీగా – హిందువులు, ముస్లింలు, పార్సీలు అన్న పేర్లతో జట్లు ఏర్పడి క్రికెట్ ఆడుతుండే వారు. ఇలా క్రీడల్లో మతాల ప్రస్తావన వద్దని, మతపరమైన జట్లను రద్దు చేయమని గాంధీజీ కోరారు. కానీ ఫలితం లేకపోయిందనేది వేరే విషయం.

1948లో డాన్ బ్రాడ్‌మన్ ఆఖరు టెస్ట్ మ్యాచ్ చూడడానికి గాంధీజీ కుమారుడు దేవదాస్ గాంధీ (అప్పట్లో 'హిందుస్తాన్ టైమ్స్' ప్రత్యేక సంపాదకుడు) లండన్ వెళ్ళాడు.

ఆయన క్రికెట్ మ్యాచ్‌కు టికెట్ అయితే సంపాదించుకోగలిగాడు కానీ బస చేయడానికి హోటల్ గది మాత్రం దొరకలేదు. చివరికి ఆయనకు తెలిసిన ఓ జైలరు, తన జైలులో బస ఏర్పాటు చేశాడు. అతిథిగానైనా సరే, గాంధీగారబ్బాయి బ్రిటిష్ వారి జైలులో ఉండడం ఎంత సబబుగా వుంది?